శామ్ రావు విష్ణు పరులేకర్
వర్సెస్
జిల్లా మెజిస్ట్రేట్, తాన
(మరియు సంబంధిత పిటిషన్)

1956
సెప్టెంబర్ 17

[గౌరవ ప్రధాన న్యాయమూర్తి ఎస్. ఆర్. దాస్ వేంకటరామ అయ్యర్, బి.పి. సిన్హా, ఎస్.కె. దాస్, మరియు గోవిందా మెనన్, న్యాయమూర్తులు]

**ప్రివేంటివ్ డిటెన్షన్** - జిల్లా మెజిస్ట్రేటు ఇచ్చిన నిర్భంద ఉత్తర్వులు – నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి పంపబడింది రాష్ట్ర ఆమోదం – తర్వాత పంపిన ఉత్తర్వులకు ఆధారాలు నిర్భందం – చెల్లుబాటు – "ఆ ఉత్తర్వులు జారీ చేయుటకు గల ఆధారాలు వర్తింపు ప్రివేంటివ్ డిటెన్షన్ చట్టము, 1950 (1950 సం.IV వ చట్టము సెక్షను లు 3(2)(3), 7.

ప్రివేంటివ్ డిటెన్షన్ చట్టం 1950లోని భాగం-3 , ఉపవిభాగం(3) ప్రకారం నిభందం యొక్క ఉత్తర్వు చేసినప్పుడు సబ్ సెక్షన్ (2) లో పేర్కొన్న అధికారి అతను ఆ వాస్తవాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి నిర్భందానికి గల కారణాలతో సహా ని వేదించాలి ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందక పోతే అటువంటి ఉత్తర్వు పన్నెండు రోజుల కంటే ఎక్కువ కాలం పాటు అమలులో ఉండదని చెపుతుంది.

సెక్షన్ 7(1) క్రింద " ఒక నిర్భందపు ఉత్తర్వు మేరకు ఒక వ్యక్తిని నిర్భందించినప్పుడు అటువంటి ఉత్తర్వు చేసిన అధికారి ఆ వ్యక్తికి ఉత్తర్వుకు గల కారణాలు తెలియచేయాలి మరియు అటువంటి ఉత్తర్వుకు వ్యతిరేకంగా, త్వరగా సంబంధిత ప్రభుత్వానికి విన్నవించుకొనుటకు అవకాశం ఇవ్వాలి.

ప్రివేంటివ్ డెటెక్షన్ చట్టం 1950లోని సెక్షన్ 3(2) క్రింద జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి 27.01.1956 తేదీన పిటిషనర్ లను అరెస్టు చేశారు. ఉత్తర్వుల తరువాతి రోజే అతను తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపగా వారు దానిని ఫిబ్రవరి 3 , 1956న ఆమోదించారు. ఈ మధ్యలో

ఉత్తర్వులకు గల కారణాలను జిల్లా మెజిస్ట్రేట్ రూపొందించి చట్టంలోని సెక్షన్-7 క్రింద తేదీ 31.01.1956న పిటిషనర్ లకు ఇచ్చారు. ఈ కారణాల ప్రతిని 6వ ఫిబ్రవరి 1956 న రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. పిటిషనర్లు తమ నిభందం యొక్క చెల్లుబాటును సవాలు చేశారు మరియు ఇతరములతో పాటుగా, సెక్షన్ 3(3) తో ఉన్న " grounds on which the order has been made" పదములు చట్టములోని సెక్షన్ 7 లో సూచించిన పదాలు ఒక్కటేనని , అవి ఒకే అర్థం కలిగి ఉండాలని మరియు సెక్షన్-7 లో సూచించిన కారణాల ప్రతిని సెక్షన్ 3(3) క్రింద నివేదికతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నిర్బంధపు ఉత్తర్వుల ఆమోదం కంటే ముందే పంపలేదని ఇక్కడ చటం నిర్ధేశించిన విధానం అతిక్రమించబడినదని, దరిమిలా నిర్బంధం చట్టం విరుద్దమని వాదించారు. జిల్లా మెజిస్ట్రేట్ పంపిన నివేదికతో నిర్బంధపు ఉత్తర్వు జారీ చేసిన వాస్తవంతోపాటు తాను అట్టి ఉత్తర్వును ఇచ్చుటకు గల ముఖ్యాంశాలు (మెటేరియల్స్) కూడా తెలిపారు.

సెక్షన్3(3) క్రింద జిల్లా మెజిస్ట్రేట్ తన నివేదికతో పాటు పంపాల్సిన కారణాలు పంపకపోవడం తరువాత వాటిని సెక్షన్-7 క్రింద నిర్బంధితునికి ఇవ్వడం ఆ ఉప విభాగం నిర్ధేశాలను ఉల్లంఘున కాదు మరియు ఈ ముఖ్యాంశాలపై తను ఉత్తర్వు నివేదించినప్పుడే అది తగు విధంగా పాటించినట్లు. చట్టములోని సెక్షన్ 3(3) మరియు 7లలోని " the grounds on which the order has been made" అన్న వ్యక్తీకరణ పరిధి మరియు ఉద్దేశం పూర్తిగా భిన్నమైనవి మరియు నిర్బంధితునికి ఇచ్చిన కారణాలు, ఆ ఉత్తర్వుల ఆమోదానికి ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉండటం తప్పనిసరి కాదు.

**ఒరిజినల్ అధికార పరిధి: 1956లో నెం.100 మరియు నెం.101 పిటిషన్లు.**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం హెబియస్ కార్పస్ స్వభావంలో రిట్ ల కోసం పిటిషన్లు.**

**పిటిషనర్ల తరపున ఎన్‌సి ఛటర్జీ సాధన్ చంద్ర గుప్తా మరియు జనార్దన్ శర్మ.**

**CK డాఫ్తరీ, భారతదేశ సొలిసిటర్-జనరల్, పోరస్ A. మెహతా మరియు RH ధేబర్, ప్రతివాదుల కోసం.**

1956 సెప్టెంబర్ 17 కోర్టు తీర్పును న్యాయమూర్తి వెంకటరామ అయ్యర్

ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం హెబియస్ కార్పస్ స్వభావంతో కూడిన రిట్ జారీకి సంబంధించిన పిటిషన్లు. 1956 జనవరి 26న, జిల్లా మేజిస్ట్రేట్ థానా , పిటిషనర్లను నిర్బంధించడానికి మరియు ఆదేశాలను థానా అమలు చేయడంలో , 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ IV (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 3(2) కింద ఉత్తర్వులు జారీ చేశారు. 27 జనవరి 1956న అరెస్టు చేశారు. మరుసటి రోజు, జిల్లా మేజిస్ట్రేట్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు , అది 3 ఫిబ్రవరి 1956న ఆమోదించబడింది. ఇంతలో, 30 జనవరి 1956న జిల్లా మేజిస్ట్రేట్ ఏ కారణాలపై నిర్బంధ ఉత్తర్వులు ఇచ్చారో రూపొందించారు మరియు 1956 జనవరి 31న పిటిషనర్లకు అదే విషయాన్ని తెలియజేశారు. ఈ కారణాల ప్రతిని 6 ఫిబ్రవరి 1956న రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

పిటిషనర్లు రెండు కారణాలపై నిర్బంధం యొక్క చెల్లుబాటును సవాలు చేశారు. మొదటిది చట్టంలోని సెక్షన్ 7 కింద తమకు అందించిన నిర్బంధ క్రమానికి సంబంధించిన కారణాలు అస్పష్టంగా ఉన్నాయని, రెండవది చట్టంలోని సెక్షన్ 3 (3)లోని నిర్దేశాలను పాటించలేదని వారు వాదించారు. 1956 జనవరి 28న తన నివేదికతో పాటుగా కాకుండా 6 ఫిబ్రవరి 1956న, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వును ఆమోదించిన తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపబడింది.

మొదటి వివాదంలో ఎలాంటి సారాంశం లేదు. పిటిషనర్లకు పంపిన సమాచారంలో ఇలా ఉంది: "1955లో వర్షాకాలంలో , మీరు థానా జిల్లాలోని ఉంబర్‌గావ్ , ధను, పాల్ఘర్ మరియు జవహర్ తాలూకాలలో ఆదివాసీల రహస్య సమావేశం నిర్వహించి , గ్రామాల నుండి వచ్చిన కూలీలను భూస్వాముల వద్ద పని చేయకుండా నిరోధించడానికి బెదిరింపులు , హింస మరియు దహనం చేయడం అవలంబించమని వారిని ప్రేరేపించారు మరియు పురికొల్పారు. మీ ప్రేరేపణ మరియు పురికొల్పడం

ప్రత్యక్ష ఫలితంగా , ఈ తాలూకాలోని ఆదివాసీల ప్రమేయం గల బెదిరించడం , హింసించడం మరియు కాల్చడం వంటి అనేక కేసులు ఉన్నాయి. ఈ కేసులలో కొన్ని క్రింద వివరించబడ్డాయి..........." తర్వాత కేసుల వివరణాత్మక పట్టిక ఇచ్చారు అందులో వారు పాల్గొన్నారని ఆరోపించిన రహస్య సమావేశాలు ఎప్పుడు, ఎక్కడ జరిగాయన్న దాని గురించి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని , వర్షాకాలంలోనే జరిగాయన్న స్థూల ప్రకటన చాలా విశాలమైనది , అస్పష్టంగా ఉందని తిరస్కరించదగినదని పిటిషనర్ల వాదించారు. అయితే, తరువాతి వివరాలు , అనేక సంఘటనలు జరిగిన తేదీలను చెప్పాయి మరియు సమావేశాలు తప్పకుండా ఆ తేదీల సమీపంలోనే నిర్వహించబడ్డాయని స్పష్టంగా తెలుస్తుంది. తదుపరి వాస్తవాలను బహిర్గతం చేయడం ప్రజా ప్రయోజనాల రీత్యా కూడదని ఆ సమాచారం తెలుపుతుంది మొత్తం సమాచారాన్ని చదివితే దేని గురించి అభియోగాలు మోపారో పిటిషనర్ లకు వివరించడం మరియు దానిపై వారి వివరణను ఇవ్వడానికి వీలు కల్పించడం చాలా ఖచ్చితమైనదని మేము అభిప్రాయపడుతున్నాము. రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం బాంబే హైకోర్టులో పిటిషనర్లు వేసిన హెబియస్ కార్పస్ దరఖాస్తులలో ప్రధాన న్యాయమూర్తి చాగ్లా తీసుకున్న అభిప్రాయం ఇది , మరియు మేము దానితో ఏకీభవిస్తున్నాము. అందువల్ల కారణాలు అస్పష్టంగా ఉన్నాయనే ఫిర్యాదు విఫలం కాక తప్పదు.

రెండవ వివాదానికి సంబంధించి , ఈ ప్రశ్నపై ప్రభావం గల చట్టంలోని సంబంధిత సెక్షన్‌లను పొందుపర్చడం ఉపయోగకరంగా ఉంటుంది :

సెక్షన్ 3(1) "కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం :-

(ఎ) ఏ వ్యక్తి అయిన ఏ విధంగానూ ప్రతికూలంగా వ్యవహరించుటను నిరోధించే ఉద్దేశ్యంతో సంతృప్తి చెందితే-

(i) భారతదేశ రక్షణ, విదేశీ అధికారంతో భారతదేశ సంబంధాలు లేదా భారతదేశ భద్రత, లేదా

(ii) రాష్ట్ర భద్రత లేదా ప్రజా భద్రత నిర్వహణ, లేదా

(iii) సమాజానికి అవసరమైన సరఫరాలు మరియు సేవల నిర్వహణ; లేదా

(బి) ఫారినర్స్ యాక్ట్ , 1946 (XXXI ఆఫ్ 1946) యొక్క అర్థంలో విదేశీయుడిగా ఉన్న ఏ వ్యక్తి సంబంధించి అయినా భారతదేశంలో కొనసాగే అతని ఉనికిని నియంత్రించే ఉద్దేశ్యంతో లేదా భారతదేశం నుండి అతని బహిష్కరణకు ఏర్పాట్లు చేసే ఉద్దేశ్యంతో , అటువంటి వ్యక్తిని నిర్బంధించమని ఆదేశిస్తూ ఉత్తర్వు ఇవ్వడం అవసరం అని సంతృప్తి చెందితే

**(2) కింది అధికారులలో ఎవరైనా, అవి,–**

(ఎ) జిల్లా మేజిస్ట్రేట్లు,

(బి) ఇందు గురించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా అధికారం పొందిన అదనపు జిల్లా మేజిస్ట్రేట్లు,

(సి) బొంబాయి, కలకత్తా, మద్రాసు లేదా హైదరాబాద్ పోలీసు కమీషనర్,

(డి) హైదరాబాద్ రాష్ట్రంలోని కలెక్టర్ సబ్–సెక్షన్ ( 1)లోని క్లాజ్ (ఎ)లోని సబ్–క్లాజులు ( ii) మరియు (iii)లోతెలిపిన విధంగా సంతృప్తి చెందితే , పేర్కొన్న సబ్–సెక్షన్ దఖలుపడిన అధికారాలను వినియోగించుకోవచ్చు.

(3) సబ్–సెక్షన్ (2)లో పేర్కొన్న అధికారి ఈ సెక్షన్ కింద ఏదైనా ఉత్తర్వు ఇచ్చినప్పుడు అతను ఆ ఉత్తర్వు చేసిన కారణాలతో పాటు తన ఆధీనుడై ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే నివేదించాలి. అతని అభిప్రాయం ప్రకారం ఈ అంశంపై ప్రభావం చూపు ఇతర వివరాలు మరియు నివారక నిర్బందం (రెండవ సవరణ ) చట్టం , 1952 ప్రారంభమయిన తర్వాత చేసిన అటువంటి ఉత్తర్వు ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే తప్ప, అది చేసిన తర్వాత పన్నెండు రోజుల కంటే ఎక్కువ కాలం అమలులో ఉండదు.

4) ఈ సెక్షన్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉత్తర్వు చేసిన లేదా ఆమోదించినప్పుడు వీలైనంత త్వరగా ఆ వాస్తవాన్ని కారణాలతో పాటు మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభిప్రాయం ప్రకారం

అటువంటి ఉత్తర్వు ఇవ్వడానికి అవసరమగు ప్రభావం గల ఇతర వివరాలు కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలి.

సెక్షన్ 7(1) “నిర్బంధ ఉత్తర్వును అనుసరించి ఒక వ్యక్తిని నిర్బంధించిన పక్షంలో ఉత్తర్వు చేసిన అధికారి వీలైనంత త్వరగా కానీ నిర్బంధ తేదీ నుండి ఐదు రోజులలోపు ఉత్తర్వు ఇచ్చుటకు కారణాలను అతనికి తెలియజేసి ఆ ఉత్తర్వుకు వ్యతిరేకంగా తగిన ప్రభుత్వానికి విన్నవించుకునే ముందుస్తు అవకాశాన్ని అతనికి కల్పించాలి. (2) సబ్ సెక్షన్ (1) లో ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకమని భావించే వాస్తవాలను బహిర్గతం చేయమని ఆ అధికారిని నిర్ధేశించదు”.

ఈ సెక్షన్‌లపై, పిటిషనర్ల కోసం శ్రీ ఛటర్జీ గారి వాదన ఏమిటంటే , సెక్షన్ 3 (3) ప్రకారం సెక్షన్ 3(2) లో పేర్కొన్న అధికారులలో ఒకరు నిర్బంధానికి ఆర్డర్ చేసినప్పుడు –ఈ కేసులో అలా చేయబడింది – ఆ అధికారి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు చేసిన కారణాలతో కలిసి వాస్తవాన్ని నివేదించాలి; నిర్బంధితుని హక్కులను కాపాడేందుకు ఈ నిబంధన స్పష్టంగా ఉద్దేశించబడింది , ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మీదట ప్రభుత్వం ఉత్తర్వును ఆమోదించాలా వద్దా అని నిర్ణయించుకోవాలి;, అందువల్ల ఎప్పుడైతే వారు ఆర్డర్‌ను ఆమోదించకముందే రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ఆధారాలను అందుబాటులో ఉంచలేదో , ప్రస్తుత కేసులో జరిగినట్లుగా , శాసనం నిర్ధేశించిన ప్రక్రియ యొక్క స్పష్టమైన ఉల్లంఘన ఉంది మరియు నిర్బంధం చట్టవిరుద్ధంగా మారింది.

ఇప్పుడు, 1956 జనవరి 28న సెక్షన్ 3(3) కింద జిల్లా మేజిస్ట్రేట్ ఒక నివేదిక పంపినప్పుడు , అతను కేవలం ఉత్తర్వును రూపొందించిన వాస్తవాన్ని మాత్రమే కాకుండా తాను ఏ అంశాల ఆధారంగా ఉత్తర్వులిచ్చాడో కూడా నివేదికను పంపాడని ప్రతివాది తరపున దాఖలు చేసిన అఫిడవిట్ నుండి స్పష్టమైంది. నిర్బంధ 1956 జనవరి 30న రూపొందించి, 1956 జనవరి 31న తమకు తెలియజేసిన

ఆధారాలను కూడా నివేదికతో పాటు పంపాలని పిటిషనర్ వాదన . జిల్లా మేజిస్ట్రేట్ చేసినది సెక్షన్ 3 (3) యొక్క నిర్దేశాలను తగినంతగా పాటించిందా అనేది ప్రశ్న , మరియు అది ఆ సెక్షన్‌లో సంభవించే "ఆర్డర్ చేసిన ఆధారాలు" అనే పదాల వివరణపై ఆధారపడి ఉంటుంది. ఈ పదాలను వాటి సహజ మరియు సాధారణ అర్థంలో అర్థం చేసుకుంటే , అవి ఆర్డర్ కు ఆధారంగా ఉన్న ఏదైనా సమాచారం లేదా అంశాలను కలిగి ఉంటాయి. ఆక్స్‌ఫర్డ్ కాన్సైస్ నిఘంటువు "గ్రౌండ్" అనే పదానికి క్రింది అర్థాలను ఇస్తుంది: 'బేస్, ఫౌండేషన్, మోటివ్, చెల్లుబాటు అయ్యే కారణం '. ఈ నిర్వచనంపై , జిల్లా మేజిస్ట్రేట్ నిర్బంధం యొక్క ఉత్తర్వును రూపొందించుటకు ఆ అంశాలను సరైన ఆధారంగా వర్ణించవచ్చు. కానీ కానీ సెక్షన్ 3(3) లో "ఆర్డర్ చేయబడిన ఆధారాలు" అనే వ్యక్తీకరణ , పదానికి పదం, సెక్షన్ 7లో ఉన్నట్లే ఉంది. అదే నిర్బంధానికి అదే వ్యక్తీకరణ వస్తుంది అని చటర్జీగారు వాదించారు తప్పనిసరిగా అదే నిర్మాణాన్ని తీసుకోవాలన్నారు. సెక్షన్ 3కి కావలసింది ఏమిటంటే , నిర్బంధానికి సంబంధించిన ఉత్తర్వును రూపొందించినప్పుడు ఆ అధికారి ఆ ఉత్తర్వుకు సంబంధించిన కారణాలను రూపొందించి , దానిని సెక్షన్ 3(3) కింద రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలి మరియు సెక్షన్ 7 కింద నిర్బంధితునికి. అందువల్ల ఉత్తర్వుకు ఆధారమైన అంశాల నివేదికను కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం సరిపోదు. మాక్స్‌వెల్ యొక్క ఇంటర్ ప్రిటేషన్ ఆఫ్ స్టాట్యూట్స్ , 10వ ఎడిషన్ , పేజీ 522లోని భాగం పైన ఆధారం ఉంచబడింది.

"అన్ని సంధార్భాలలో చట్టంలోని ప్రతి భాగంలో ఒకే వ్యక్తీకరణను ఉపయోగించడం ద్వారా ఒకే అదే అర్థం సూచించబడుతుందని భావించడం సహేతుకమైనది".

పిటిషనర్లు వాదించిన నిర్మాణ నియమం బాగా స్థిరపడింది , అయితే చట్టం యొక్క నిజమైన భావన ఏమిటో నిర్ణయించడంలో ఇది ఒక అంశంగా మాత్రమే ఉంటుంది. నిర్దిష్ట నిబంధన వెనుక ఉద్దేశ్యం

మరియు శాసన పథకంలో దానిని చేర్చుటకు అమరికకు సంబంధించి ఏది అవసరమో గుర్తించి నిర్ధారించడం. "ఊహించడం", అదే పదాలు ఒకే అర్థంలో ఎంత స్వల్పంగా మరియు “ఒకవేళ తగు కారణం చెప్పగలిగితే చట్టంలోని ఒక భాగంలో ఉన్న ఒక పదాన్ని చట్టంలోని మరొక భాగంలో ఉన్న దాని నుండి వేరే అర్థంలో తీసుకోవడం సరైనది” అని క్రెస్ చెప్పారు (శాసన చట్టం , 5వ ఎడిషన్ , పేజీ 159). మరియు, పిటిషనర్లు ఆధారపడిన మ్యాక్స్ వెల్ చట్టం యొక్క ప్రకటనలో ఇంకా గమనించినది:

"కానీ ఊహ పెద్దగా బలమైనదికాదు ఒక ఉండదు. ఒక పదం. ఒకే శాసనంలో మరియు ఒకే విభాగంలో కూడా వివిధ అర్థాలలో ఉపయోగించవచ్చు". (చట్టాల వివరణ, పేజీ 322)

రెండు నిబంధనలను వాటి సందర్భంలో పరిశీలిస్తే ఆ సబ్ క్లాజ్‌లో పేర్కొన్న ఆధారాలు ఉన్నప్పుడు సెక్షన్ 3(1) కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి , నిర్బంధ ఉత్తర్వును జారీ చేసే అధికారాన్ని కల్పిస్తున్నట్లు కనిపిస్తుంది . ఈ నిబంధన కింద ఉత్తర్వు చేసినప్పుడు , సెక్షన్ 7 ప్రకారం నిర్బంధానికి గల కారణాలను నిర్బందితుని హక్కుగా వీలైనంత త్వరగా తెలియజేయాలి మరియు ఆ ఉత్తర్వుకి వ్యతిరేకంగా ప్రాతినిధ్యం చేసుకోవడానికి అతనికి వీలు కల్గించేది , ఇది ఆర్టికల్ 22(5) ప్రకారం ఒక హామీ ఇవ్వబడిన ప్రాధమిక హక్కు తరువాత సెక్షన్ 3(2) కు వస్తే ఇది సెక్షన్ 3( 1) కింద రాష్ట్ర ప్రభుత్వానికి దఖలు పడిన అధికారాన్ని అందులో పేర్కొన్న అంశాలకు సంబంధించి నిర్దిష్ట అధికారులచే వినియోగించబడుతుంది. సెక్షన్ 3(1) కింద ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వబడిన అధికార వికేంద్రీకరణ ప్రతినిధి తన అధికార పరిధిలో మరియు న్యాయంగా మరియు సక్రమంగా వ్యవహరిస్తారని మరియు అతనిపై రాష్ట్రం తగిన మరియు సమర్ధవంతమైన నియంత్రణ మరియు పర్యవేక్షణ కలిగి ఉంటుందిని నిర్ధారించడానికి విభాగం 3(2) ప్రకారం చర్య తీసుకున్నప్పుడు పాటించవలసిన ప్రత్యేక విధానాన్ని 3(3) సెక్షన్ అమలు చేస్తుంది. సెక్షన్ 3(2) కింద ఉత్తరువు చేసే అధికారి తదనుగుణంగా ఉత్తర్వు యొక్క వాస్తవాన్ని దాని కారణాలతో

పాటు రాష్ట్రానికి తక్షణమే నివేదించాలి మరియు పన్నెండు రోజులలోపు ఆర్డర్ ను రాష్ట్రం ఆమోదించకపోతే అది తనంతతానే ముగిసిపోతుంది. ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం మరియు దానికి లోబడి ఉన్న అధికారులు చట్టబద్ధమైన వికేంద్రీకరణ క్రింద దాని అధికారాన్ని వినియోగించుకోవడం మధ్య వ్యవహారాన్ని నియంత్రించడానికి ఉద్దేశించబడ్డాయి మరియు వాటి పరిధి నిర్బంధితుని హక్కుతో వ్యవహరించే సెక్షన్ 7 నుండి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బిన్నంగా ఉంటుంది మరియు దాని ఆధీన ఆధికారులు సెక్షన్ 3(3) ప్రకారం నిర్బంధానికి గల కారణాలను సంబందిత అధికారి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంది. సెక్షన్ 7 ప్రకారం నిర్బందితునికి ఆధారాల నివేదికను పంపాలి తద్వారా అతను ఉత్తర్వుకు వ్యతిరేకంగా తెలియజేయాల్సి ఉంది. సెక్షన్ 7 ప్రకారం నిర్బందితునికి ఆధారాల నివేదికను పంపాలి, తద్వారా అతను ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రతినిధ్యం చేయవచ్చు. 'రెండు సెక్షన్ ఉద్దేశ్యం చాలా భిన్నంగా ఉంది, ఇది సెక్షన్ 3(3)లో "ఉత్తర్వు చేయబడిన ఆధారాలు" అనే వ్యక్తీకరణను ఇది సెక్షన్ 7 లో అదే అర్థంలో భావించలేము.

సెక్షన్ 3(3) లో పేర్కొన్న కారణాలు సెక్షన్ 7 లో ప్రస్తావించిన వాటితో సమానంగా ఉండాలని శాసనసభ ఆలోచించి ఉండకపోవచ్చని , అయితే కిందప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆ అధికారి భావించినట్లయితే నిర్బందితునికి వాస్తవాలను బహిర్గతం చేయకూడదని సెక్షన్ 7(2) అధికారం ఉంది , ఈ వాస్తవాలు సెక్షన్ 3(3) కింద రాష్ట్ర ప్రభుత్వానికి అధీన ఆధికారి నివేదికలో ప్రముఖంగా కనిపిస్తాయి . మరియు ఆమోదం కోసం ఆధారం అవుతాయి. సెక్షన్ 3(3) కింద అందించబడిన ఆధారాలు సెక్షన్ 7 కింద నిర్బందితునికి తెలియజేయాల్సిన అవసరం లేని విషయాలను కలిగి ఉంటే "ఉత్తర్వు చేయబడిన ఆధారాలు" అనే వ్యక్తీకరణ రెండు విభాగాలలో ఒకే అర్థాన్ని కలిగి ఉండదు.

ఈ ముగింపుకు మద్దతుగా మరో కారణం కూడా ఉంది. సెక్షన్ 3(2) లో పేర్కొన్న అధికారి దాని ముందు ఉంచిన అంశాలను పరిశీలించి ఆ సెక్షన్ కింద చర్య తీసుకోవాలని నిర్బంధాన్ని ఆదేశించి సెక్షన్ 3(3) ప్రకారం ఆ వాస్తవాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి ఆధారాలతో నివేదించాలి. కానీ సెక్షన్ 7 ప్రకారం, అధికారి యొక్క విధి ఏమిటంటే , వీలైనంత త్వరగా నిర్బంధితునికి ఆధారాలను తెలియజేయడం. ఇప్పుడు, ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రాతినిధ్యం వహించడానికి డిటెన్యూకు అవకాశం కల్పించడమే ఈ నిబంధన యొక్క లక్ష్యం కాబట్టి , అతను అలా చేయడానికి వీలుగా కారణాలు తగిన విధంగా ఖచ్చితమైనవి మరియు వివరంగా ఉండాలి. చట్టంలోని సెక్షన్ 7 కింద నిర్బంధితునికి ఇవ్వాల్సిన సమాచారం అనేది ఉత్తర్వు మరియు దానికి మద్దతుగా ఉన్న వివరాలకు సంబంధించిన ఆధారాలను సెక్షన్ 7(2) కి లోబడి నిర్దేశించే ఆధికారిక పత్రం అని స్పష్టంగా తెలుస్తుంది ; అయితే సెక్షన్ 3(3) కింద రాష్ట్రానికి ఇచ్చే నివేదిక శాఖల మధ్య అంతర్గత రహస్య సమాచారం స్వభావంలో తక్కువ అధికారిక పత్రం , ఇది ఉత్తర్వు చేసిన వివరాలను కలిగి ఉంటుంది. వాటి పరిధి మరియు ఉద్దేశ్యంలో చాలా బిన్నంగా ఉన్న రెండు సమాచారాలలోని విషయం ఉండాలని ఉద్దేశించి సరికాదు.

శ్రీ ఎన్. సి. ఛటర్జీ , నిర్బంధితునికి అందించిన ఆధారాలు రాష్ట్ర ప్రభుత్వం ఉతర్వును ఆమోదించే ముందు తప్పనిసరిగా ఉండాలనే తన వాదనకు మద్దతుగా ప్రధాన న్యాయమూర్తి కనియా బొంబాయి రాష్ట్రం వెర్సెస్ ఆత్మ రామ్ శ్రీధర్ వైద్య ( 1) యొక్క కొన్ని పరిశీలనలను కూడా ఉదహరించారు. ప్రధాన న్యాయమూర్తి ఇలా అన్నారు:

"పైన పేర్కొన్న విధంగా ఉత్తర్వు చేయడానికి కారణాలు , నిర్బంధించే అధికారి, ఉత్తర్వు చేయడం అవసరమని సంతృప్తి చెందిన కార ణాలే అని స్పష్టంగా ఉంది. కాబట్టి ఉత్తర్వు చేసినప్పుడు ఈ కారణాలు తప్పనిసరిగా ఉనికిలో ఉండాలి".

కానీ పై భాగంలో సూచించిన ఆధారాలు ఉత్తర్వు చేయడానికి కారణాలు , అవి ఉన్న అధికారిక వ్యక్తీకరణలో ఉన్నవి కాదు మరియు ఈ క్రింది పరిశీలన నుండి మరింత స్పష్టంగా తెలుస్తుంది:

"వాటి స్వభావం ప్రకారం , ఆధారాలు వాస్తవ ముగింపులు మరియు అన్ని వాస్తవాల వివరణాత్మక పూర్తి పఠనం కాదు".

సెక్షన్ 3(3) కింద ధానా జిల్లా మేజిస్ట్రేట్ తన నివేదికతో పాటుగా పంపడంలో వైఫల్యం తరువాత సెక్షన్ 7 కింద నిర్బంధితునికి అతను తెలియజేసిన కారణాలే ఆ ఉప-విభాగం క్రింద విధిని ఉల్లంఘించలేదని మా ముగింపు మరియు దేని ప్రాతిపదికన అతను ఉత్తర్వు చేసిన అంశాలను నివేదించినప్పుడు అది తగినంతగా పాటించబడింది.

పిటిషనర్ల యొక్క రెండవ వాదన కూడా విఫలమైంది , కాబట్టి ఈ దరఖాస్తులను తప్పనిసరిగా తోసిపుచ్చబడాలి

---

(1) [1951] SCR 167, 178.